www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 3 డిసెంబర్ 2022
5
చిత్తూరు

విద్యుత్‌ఘాతానికి ఏనుగు మృతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం (చిత్తూరు జిల్లా)
ట్రాన్స్‌ఫార్మర్ తగిలి విద్యుత్ ఘాతంతో మగ ఏనుగు మతిచెందిన సంఘటన శుక్రవారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో జరిగింది. అటవీ అధికారుల సమాచారం మేరకు.. మొగిలివారిపల్లి గ్రామ సమీపంలోని కుంటపెల్ల అటవీప్రాంతంలో ఒంటరి మగ ఏనుగు సంచరిస్తూ విద్యుత్తు

ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మతిచెందింది. డీఎఫ్‌వో చైతన్యకుమార్‌రెడ్డి, తహసీల్దారు బెన్‌రాజ్, రేంజర్లు బాలకష్ణ, నమిఅల్లా, సర్పంచ్ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శనివారం పోస్టుమార్టం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

లాభాల పంటలే పండిద్దాం..!

రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి

వ్యవసాయ అనుబంధశాఖల అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి

ప్రజాశక్తి – చిత్తూరు అర్బన్
రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయ రంగాన్ని లాభాల దిశగా నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నారని, క్షేత్రస్థాయిలో రైతులకు సహకరించడానికి ఉద్యోగస్తులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర వ్యవసాయ అగ్రి మిషన్ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో గల మీటింగ్ హాల్లో సమీక్ష నిర్వహించారు. లాభాలొచ్చే పంటల్నే రైతులు పండించేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ రంగం అభివద్ధి కోసం రైతు భరోసా కేంద్రాలను అభివద్ధి చేసి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు పంపిణీ చేసి విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతులకు అన్ని విధాలుగా సహకరించేందుకు పనిచేస్తున్నాయని అన్నారు. సాగు చేసిన ప్రతి ఎకరాకూ గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, రైతు నష్టపోకుండా కనీస మద్దతు ధర ఇచ్చేలా చూస్తున్నారని అన్నారు. క్రమం తప్పకుండా వ్యవసాయ మండల సమావేశం నిర్వహిస్తూ జిల్లాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తూ పరిష్కరిస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు చేస్తూ నూతన శాస్త్రీయ విధానాల ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ మరోవైపు సేంద్రియ వ్యవసాయాన్ని కూడా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. వ్యవసాయ పరికరాలను మరో రెండు మూడు నెలల్లో పూర్తిస్థాయిలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల వ్యవసాయం పట్ల అత్యధిక శ్రద్ధ చూపుతోందన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోపాడి పరిశ్రమ మీద ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్నారని, దేశీయ ఆవులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలువురు రైతులు ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని కోరుతున్నారన్నారు. మొదట ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ స్థితిగతులను గురించి జిల్లా వ్యవసాయ అధికారి రత్న ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, శాస్త్రవేత్త చంద్రశేఖర రెడ్డి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి వెంకటరావు, పట్టు పరిశ్రమ శాఖ అధికారిని శోభారాణి, ఉద్యాన వనశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సేంద్రీయ వ్యవసాయం పరిశీలన
మధ్యాహ్నం వైస్ చైర్మన్ తవణంపల్లి మండలంలోని ఎగువ తవణంపల్లిలో వినోద్ రెడ్డి కంపెనీలో పని చేస్తూ ఆ వత్తిని వదులుకొని సేంద్రియ వ్యవసాయం చేస్తూ శాస్త్రీయ పద్ధతిలో నూనెలను తయారుచేసి, గోమూత్రం పేడ నుంచి వివిధ వస్తువులను తయారు చేసి ఆన్లైన్ ద్వారా వ్యాపారం చేస్తున్న తీరును పరిశీలించారు. ఏ విధంగా పేడ నుంచి పిడకలను వివిధ ఆకతులలో తయారుచేసి అమ్మడం జరుగుతుందని వివరించారు. గతంలో ఫార్మా కంపెనీలో పనిచేస్తూ 10 సంవత్సరాల క్రితం ఆ వత్తిని వదులుకొని గ్రామంలో స్థిరపడి ఈ వ్యాపారం చేసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంటున్నానని వివరించారు. అనంతరం వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ కామాలూరు గ్రామంలో పూర్ణచంద్రారెడ్డి అనే రైతు దేశీయ పశు సంపదను ప్రోత్సహిస్తున్న విధానం పరిశీలించారు. షాహివాల్, గిర్, ఒంగోలు జాతి, పుంగనూరు జాతి పశు సంపదను ప్రోత్సహిస్తూ పేడ మూత్రం నుంచి ఘన జీవామతం, ద్రవ జీవామతం తయారుచేసుకుని మామిడి చెట్లకు స్ప్రే చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకోసం వివిధ రకాలుగా నిల్వ ఉంచిన పదార్థాలను వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రత్న ప్రసాద్, వర్ధక శాఖ అధికారి వెంకట్రావు లతోపాటు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయ పంటలు పరిశీలిస్తున్న వైస్ చైర్మన్ నాగిరెడ్డి

ఆరు నూరైనా 'రైతుభేరి' నిర్వహిస్తాం..!

రామచంద్ర యాదవ్ యువసేన వెల్లడి

ప్రజాశక్తి -పుంగనూరు
సదుం మండల కేంద్రంలో ఈనెల 4న ఆదివారం రైతుభేరి సభను ఆరు నూరైనా జరిపి తీరుతామని రామచంద్ర యాదవ్ యువసేన నాయకులు సాంబమూర్తి , ఆనంద చెప్పారు. పట్టణంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త బోడే రామచంద్ర యాదవ్ యువసేన నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశం వారి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుభేరి సభ నిర్వహణపై నియోజకవర్గ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ నాయకులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సదుం గ్రామంలో రైతుభేరి కార్యక్రమాన్ని తొలుత నవంబర్ 28వ తేదీన నిర్వహించుకోవడానికి పోలీసు ఉన్నతాధికారులను అనుమతి అడిగామని, అయితే తాము అడిగిన వెంటనే సదుం గ్రామంలో నవంబర్ 30 వరకూ 30 యాక్ట్ అమల్లో ఉందని మీడియా ద్వారా చెప్పారన్నారు. దీంతో తాము సభను వాయిదా వేసుకుని డిసెంబర్ 4న ఆదివారం నిర్వహించడానికి మరలా అనుమతి కోరామని, డిసెంబర్ 5 వరకు పోలీసులు 30 యాక్ట్ అమల్లో ఉందని చెప్పడం చూస్తుంటే తమ విషయంలో ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. రైతు సమస్యల పట్ల పార్టీలకు అతీతంగా సభను నిర్వహిస్తుంటే పోలీసులకు ఎందుకు అభ్యంతరం చెబుతున్నారని ప్రశ్నించారు.

దీంతో తాము హైకోర్టును ఆశ్రయించామన్నారుర. అనుమతి వచ్చినా రాకపోయినా రైతుభేరి ధర్మయుద్ధ సభను నిర్వహించి తీరుతామన్నారు. తమపై కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. నియోజకవర్గ పరిధిలో పెద్దఎత్తున రైతులు తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్పి

ట్రాఫిక్ నిబంధనల పరికరాలు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి

చిత్తూరుఅర్బన్: ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పోలీస్ క్రీడామైదనంలో ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ మొబైల్స్ వాహనాల ముఖ్య ఉద్దేశ్యం చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, డ్రంక్ అండ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, ఓవర్‌లోడ్, ఓవర్‌స్పీడ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, హై వేస్‌లో రోడ్ సైడ్ పార్కింగ్‌లను అరికట్టడం. ఓవర్ స్పీడ్/ఓవర్ లోడింగ్ వాహనాలపై నిఘా ఉంచి చర్య తీసుకొంటారన్నారు. ఇందులో బాగంగా ఎస్పీ రోడ్ సేఫ్టీ మొబైల్స్ పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ వారు చేయదగినవి, చేయకూడనివి పనుల గురించి వివరిస్తూ వారికి అందజేసిన ట్రాఫిక్ పరికరాల గురించి అవగాహన కల్పించి వాటిని సరైన సమయంలో ఉపయోగించు కోవాలని, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి వెంటనే ప్రధమ చికిత్స అందించి అంబులన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్ కు అంతరాయం కల్గించే విధంగా రోడ్డులో అడ్డుగా ఉన్న వాహనాలను పక్కకు జరిపి ఉంచాలని, ప్రమాద భాదితుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఆదేశాలిచ్చారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ ను ఎలా ఉపయోగించాలి అనేదాని పై పోలీస్ వెల్ఫేర్ డాక్టర్స్ చే ఒక రోజు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

గంగినేని చెరువు శుభ్రతకు చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: : చిత్తూరు నగర పరిధిలో ఉన్న గంగినేని చెరువు పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ యం. హరి నారాయణన్ ఇరిగేషన్, నగరపాలక అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ గంగినేని చెరువును పరిశీలించారు. ప్రధానంగా గంగినేని చెరువులోకి మురుగునీరు కలుస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. చెరువులో నీరు కలిసే చోట పేరుకుపోయిన వ్యర్థాలను సత్వరం తొలగించాలని నగరపాలక కమిషనర్ ను ఆదేశించారు. నీటితోపాటు వచ్చే వ్యర్థాలు చెరువులోకి చేరకుండా మెష్ ఏర్పాటు చేయాలన్నారు. చెరువు పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. చెరువు ఆక్రమణలకు గురికాకుండా పక్కాగా సర్వే నిర్వహించి కంచె ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ డా. జె అరుణ, ఆర్డీఓ రేణుక, ఇరిగేషన్ డీఈ హీరా నాయక్, నగర పాలక ఎంఈ ధనలక్ష్మీ పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

చిత్తూరుఅర్బన్: శనివారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛంధ సంస్థలు, విభిన్న ప్రతిభావంతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

5న కలెక్టరేట్ ఎదుట ధర్నా : టిఎన్‌ఎస్‌ఎఫ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రభుతేజా

చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు వసతి గహాల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నారని, సంక్షేమ హాస్టల్ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని, సమస్యలు పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు ప్రభు తేజ ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలాచోట్ల స్వయంగా విద్యార్థి నాయకులు పరిశీలించి చెబుతున్న విషయం చెబుతున్నామని గుర్తు చేశారు.

పిఇఎస్ పబ్లిక్ పాఠశాలలో

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు

పిఈఎస్ పాఠశాల్లో రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి – చిత్తూరుఅర్బన్
పిఇఎస్ పబ్లిక్ పాఠశాల వేదికగా రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమ్యయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిత్తూరు జిల్లా డిఎస్పి కె శ్రీనివాసమూర్తి శాంతి పావురాలను ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ జట్ల ఆటగాళ్ళను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడా పోటీలలో జయాపజయాలు సర్వసాధారణమని, ఓటమి గెలుపుకు సోపానమని, నిరుత్సాహ పడకుండా ముందడుగు వేయాలని తెలిపారు. చిత్తూరు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంగల్రాయ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనపరచాలని ఆకాంక్షించారు. ఆటల వలన విద్యార్థులు చదువులో ఏకాగ్రతను చూపించగలరని సూచించారు. పి ఈ ఎస్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, సేవా తత్పరుడు, కార్యదక్షుడు, డాక్టర్ ఎం. ఆర్ .దొరస్వామి ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, పాల్గొనే జట్ల సభ్యులను ఉద్దేశించి, రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలను పి ఈ ఎస్ పబ్లిక్ పాఠశాల చిత్తూరులో నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఈ పోటీల వలన పి ఈ ఎస్ విద్యాసంస్థల కీర్తి రాష్ట్రవ్యాప్తంగా ప్రజ్వలింపనున్నది అన్నారు. క్రీడా పోటీల వలన మానసిక ఉల్లాసంతో పాటు, శారీరకంగా ,దఢంగా విద్యార్థులు రూపొందుతారన్నారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు పరిసర ప్రాంత విద్యార్థులే కాకుండా, అనేక జిల్లాల నుండి 30 జట్లకు పైగా ఈ బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొనబోతున్నాయి. ఇందులో మొదటి రోజు మొత్తం ఏడు జట్లు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో పి ఈ ఎస్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ ఎం కుమార స్వామి నాయుడు, పాఠశాల ప్రిన్సిపాల్ వై.వి. కష్ణ బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి – చిత్తూరుఅర్బన్
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల అమలుకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి పొందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా చిత్తూరు నుండి జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను పూర్తి పారదర్శకతతో అర్హులైన వారికి చేరేలా చూడాలని విద్య, వైద్యం, హౌసింగ్, రీ సర్వే, వైయస్సార్ సంపూర్ణ పోషణ, వ్యవసాయ అనుబంధ రంగాల అభివద్ధి, నాడు – నేడులో భాగంగా పాఠశాలలు, ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. వైద్య రంగానికి సంబంధించి ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఎక్కువ మందికి వైద్య సేవలు అందించేలా,హై రిస్క్ గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపేలా, ప్రభుత్వఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేలా చేయాలన్నారు. జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఎక్కువ మంది పేషెంట్ లకు వైద్య సేవలను అందించేలా చర్యలు చేపడుతున్నామని, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలకు సంబంధించి జిల్లా కు 519 సచివాలయా లు మంజూరు కాగా 305 పూర్తి కాగా 206 పురోగతి లో కలవని, ఆర్ బి కె లకు సంబంధించి 504 మంజూరు కాగా 267 పూర్తి కాగా 227 పనులు పురోగతిలో కలవని, డా వైయస్సార్ హెల్త్ క్లినిక్ లకు సంబంధించి 351 మంజూరు కాగా 102 పూర్తి కాగా, 238 పనులు పురోగతి లో కలవని ప్రధాన కార్యదర్శి కి కలెక్టర్ వివరించారు.

18 సంవత్సరాలు పైబడిన..

ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయండి

- జిల్లా కలెక్టర్ హరినారాయణన్

ప్రజాశక్తి –చిత్తూరుఅర్బన్: 18 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, డిఆర్ఒ ఎన్.రాజశేఖర్ తో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితాసవరణ 2023 పై తహశీల్దార్‌లు, ఎంపీడీఓలు, బిఎల్ఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, 17- 18 వయసుగల వారి వద్ద నుండి అడ్వాన్స్ ఫారంను సేకరించాలని తెలిపారు. నవంబర్ 9న ప్రకటించిన ఓటర్ల ముసాయిదా జాబితాకు ముందు ఉన్న అన్ని ఫార్మ్‌ను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఫారం-6 పెండెన్సీపై దృష్టి పెట్టాలని, దీనిని త్వరగా పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో గల సచివాలయ లలోని బిఎల్ఓలు వెరిఫికేషన్ ప్రక్రియను డిసెంబర్ ఐదో తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని పోలింగ్ స్టేషన్‌లలో ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ తక్కువగా కలదని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ అను సంధాన ప్రక్రియను డిసెంబర్ 10వ తేదీ లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ కుపుంగనూరు, జి.డి నెల్లూరు, చిత్తూరు,ఈఆర్ఓలు ప్రభాకర్ రెడ్డి, భవాని, రేణుక, పర్వీన్,ఎలక్షన్ సెక్షన్ డిటి పార్థసారథి, ఎలక్షన్ విభాగం సిబ్బంది, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ తప్పనిసరి
పూతలపట్టు: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని.. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ సూచించారు. శుక్రవారం పూతలపట్టు మండలంలో కలెక్టర్ విస్తతంగా పర్యటించి పలు పథకాల అమలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొలుత పూతలపట్టు మండలం తలుపులపల్లి జడ్పీ హైస్కూల్‌లో నాడు- నేడు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరంగా భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం పాటూరు గ్రామంలో సచివాలయాన్ని తనిఖీ చేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి సూచనలు చేశారు. తహసీల్దారు విజయభాస్కర్, ఎంపీడీవో గౌరీ, డీఈ హౌసింగ్ సుబ్రహ్మణ్యం, మెడికల్ ఆఫీసర్ ప్రియాంక, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈలు వెంకటప్రసాద్, శంకర్, ఎంఈవో కష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక - యాదమరి: దోమలను నివారించి అంటు వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు అవగాహన కల్పించాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆరిమాకులపల్లి గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే -డ్రై డే కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నివాస గహాల వద్ద నీరు నిల్వ ఉంటే అందులో దోమల లార్వాలు ఉంటాయని.. దోమలు వ్యాప్తి అధికంగా ఉంటుందన్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గన్యా జ్వరాల బారిన పడే అవకాశం ఉందన్నారు. మహిళా ఆరోగ్య కార్యకర్త ప్రియ కుమారి, ఆశా కార్యకర్తలు రమాదేవి, భువనేశ్వరి పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:
యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్టు, రూరల్ స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ సొసైటీ సహకారంతో బెంగళూరులోని ఓ ఆసుపత్రి వైద్యులచే శనివారం బైరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

19, 20 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

సిఐటియు జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న హమాలీ వర్కర్స యూనియన్ కార్మికులు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: జిల్లాలో కార్మికుల సమస్యలను, ప్రభుత్వ విధానాలను చర్చించనున్న సీఐటీయూ జిల్లా 8 మహాసభలు ఈ నెల 19, 20 తేదీల్లో జరుగుతాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చైతన్య, జిల్లా నాయకులు కాంజీవరం సురేంద్రన్; హమాలీ రాష్ట్ర నాయకులు ఆరోగ్యదాస్, యూనియన్ కార్యదర్శి ఆనంద్ చెప్పారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు లాభాలు చేకూరుస్తున్నారని అన్నారు. బిజెపి మతోన్మాద విధానాలను కార్మికులు వ్యతిరేకించి దేశ ఐక్యతను. సమగ్రతను కాపాడుకోవాలని కోరారు. జిల్లా మహాసభలు సందర్భంగా ఈ నెల 19 వ తేది చిత్తూరు లో జరుగుతున్న ప్రదర్శనలో వేలాది కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఇంటర్న్‌షిప్‌తో అవగాహన పెంచుకోవాలి

జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు

ఇంటర్న్‌షిప్ విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు

చిత్తూరుఅర్బన్: ఇంటర్న్ షిప్ ద్వారా విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. ప్రభుత్వ ఇంటర్ షిప్ పేరుతో విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించేలా కొందరు విద్యార్థులను క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం ఎంపిక చేసిందన్నారు. విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులకు సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించాలని సూచించారు. లోటు పాట్లను గుర్తించి నివేదిక అందించాలని కోరారు.

కార్మికుల సంక్షేమ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి

ప్రజాశక్తి-పలమనేరు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్‌గుప్త డిమాండు చేశారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ నిధిని చట్టబద్ధంగా నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని, నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల నిలుపుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 1214 మెమో జీవోను రద్దు చేయాలని, రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పునః ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో పలమనేరు పట్టణ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు అంజిబాబు, కార్యదర్శి లక్ష్మయ్య ,రాజా, జయంతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో చౌడేపల్లి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చౌడేపల్లె : ఢిల్లీ నగరంలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో చౌడేపల్లి మండల విద్యార్థులు సత్తా చాటారు. చౌడేపల్లెకు చెందిన బెల్లాల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవాయుపుత్ర వ్యాయామశాల తరపున మండలంలోని హాసనాపురానికి చెందిన అనూష, ఇంతియాజ్ అలీ అనే విద్యార్థులు పోటీల్లో పాల్గొని స్వర్ణం, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. ఇదే వ్యాయామశాల నుంచి తిరుపతికి చెందిన విద్యార్థులు సైతం పతకాలు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులను సర్పంచ్ శ్రీరామ్ , అధికారులు అభినందించారు.



గడప గడపకూ భరత్..!

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలంలోని చీకటిపల్లి పంచాయతీలో వెంగేపల్లి, కోటపల్లి, పచ్చరపల్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా.. లేదా.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. దేశంలో ఎవరూ చేపట్టలేని పథకాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని.. కోడి కూయకుండానే పింఛన్లు పంపిణీ జరిగిపోతోందని తెలిపారు. రానున్న రోజుల్లో మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కృష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి, గోపి, పార్టీ నాయకులు మంజునాథ్, మునెప్ప, వెంకటేష్, చంద్రశేఖర్, వరుణ్, సింగిల్ విండో ఛైర్మన్ కృష్ణమూర్తి, వెంకటాచలం, సంపంగి, ఎంపీడీవో శంకర్, అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యపై అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి-కార్వేటినగరం: నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మిరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ కంప్యూటర్స్ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో కంప్యూటర్ సైన్సు అధ్యాపకులు పి.లావణ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంకేతిక విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతిఒక్క పని సాంకేతికతతో ముడిపడి ఉందన్నారు. అనంతరం డిజిటల్ విభజన అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తపాలా కార్యాలయం కోసం ధర్నా

ప్రజాశక్తి-పాలసముద్రం: తపాలా కార్యాలయం తమ గ్రామంలోనే ఏర్పాటు చేయాలని.. సరసింహాపురం అలియాస్ అయ్యవారికండ్రిగ, మిద్దినత్తం గ్రామస్తులు శుక్రవారం పోటాపోటీగా ధర్నాలు కొనసాగిస్తున్నారు. సచివాలయం ఎదుట సరసింహాపురం గ్రామస్తులు, మిద్దినత్తం అంగనవాడీ కేంద్రం వద్ద మిద్దినత్తం గ్రామస్తులు రెండు రోజులుగా ధర్నాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని.. లేకుంటే ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

లక్ష దీపోత్సవం పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: వెదురుకుప్పం హైస్కూల్ క్రీడా మైదానంలో ఎంపీపీ బండి నాగహేమసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి కార్తీక మాస కర్తిక నక్షత్రంలో లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శుక్రవారం డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

మిట్టూరులో క్రీడాపోటీలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని నల్లవెంగనపల్లి పంచాయతీ మిట్టూరు సమీపంలోని క్రీడా మైదానంలో శుక్రవారం క్రికెట్ పోటీలను జడ్పీటీసీ సభ్యులు సుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తుందని.. విద్యార్థులు బాల్యం నుంచే క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమసుంధర్‌రెడ్డి, ఎస్సై గోపి, సర్పంచ్ పుష్ప శివాజీ, కో ఆప్షన్ సభ్యులు వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ మునిక్రిష్ణారెడ్డి, పాతగుంట సర్పంచ్ భువనేశ్వరి, నాయకులు పుత్తూరు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మరకాలకుప్పం రామయ్య, మాజీ సర్పంచులు గోవింద్, బాలకృష్ణారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

మురగప్పనాయుడి మృతికి నివాళులు

ప్రజాశక్తి-ఎన్ఆర్‌పురం: మండలంలోని ఒడ్డుపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు బోడపాటి మురగప్పనాయుడు(70) గురువారం రాత్రి మతి చెందాడు. శుక్రవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చిట్టిబాబునాయుడు, మండలపార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్‌నాయుడు, నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షుడు గుండయ్య, ,రైతు నాయకుడు బాలాజీ తదితరులు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆరోగ్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఆరోగ్య సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్యశాఖ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని తుంబు కుప్పం ప్రాథమిక వైద్య కేంద్రంలో ఈనెల 11వ తేదీన విజయవాడ తుమ్మల కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య సిబ్బంది సమావేశం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన విజయవాడలోని, తుమ్మలపల్లె కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య సిబ్బంది సమావేశం నిర్వహిస్తారని.. సమావేశానికి రాష్ట్రంలోని ఆరోగ్య సిబ్బంది సంఘ నాయకులు పాల్గొనాలని కోరారు. తుంబకుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్, చంగల్ రాయల్, వైద్య సిబ్బంది బహస్పతి, సురేంద్ర రెడ్డి, హరికష్ణ, ఉమా, షమీమ్, పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



ప్రజాశక్తి-యాదమరి: ప్రజా సమస్యల పరిష్కారమే అందరి ధ్యేయం కావాలని.. గత మూడు సమావేశాల్లోనే ప్రజా ప్రతినిధులు సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవిస్తున్నా.. పరిష్కరించకపోవడం ఏంటని.. సెలవు పెట్టి వెళ్లిపోవాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షులు సురేష్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అధికంగా విద్యుత్తు, రెవెన్యూ, హౌసింగ్, రోడ్ల సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకెళితేనే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. మోర్దానపల్లి సర్పంచ్ మీనా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సమావేశాలుగా తమ పంచాయతీలో విద్యుత్తు సమస్యపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. దీంతో వీధిలైట్లు లేకుండా గ్రామాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోయారు. అదే సమస్యపై కొట్టాలం, కేనాటంపల్లి, మాధవరం, గొల్లపల్లి గ్రామాల సర్పంచులు విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారులు పని చేయకుంటే సెలవు పెట్టి వెళ్లిపోవాలని.. ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారులు కార్యాలయాలకే పరిమితమవు తున్నారని.. క్షేత్ర స్థాయిలో పర్యటించడం లేదని.. ఆర్‌బీకే కేంద్రాలలో ఎంతమంది రైతులకు అవగాహన కల్పిస్తున్నారని ఏవో చరితను ప్రశ్నించారు. ఆఫీసుల్లో కూర్చుంటే పనులు జరగవని.. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అలాగే రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని.. రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుకోకండని తహసీల్దారుకు సూచించారు. నెలకొకసారి సమస్య ఉన్న గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆ నివేదికను తమ కార్యాలయానికి పంపాలని తెలిపారు. పశు వైద్యాధికారి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో 6 వెటర్నరీ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లారు. ఏపీవో కవిత మాట్లాడుతూ మండలంలో ఉపాధి పథకం కింద గత నాలుగు నెలలుగా బిల్లులు మంజూరు కాలేదని తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ధనుంజయరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశానికి ఏపీఎస్ఆర్టీసీ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ, ఉద్యానశాఖ అధికారులు డుమ్మా కొట్టారు. సమావేశంలో మండల అభివద్ధి అధికారి శివరాజ్, తహసీల్దారు చిట్టిబాబు, ఎస్సై సుమన్, మండల అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు హరినారాయణ రెడ్డి, రవీంద్ర, మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యం

ఎస్ఆర్‌పురంలో..

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు టి.ఎం.బాబునాయుడు ఆధ్వర్యంలో కొడతనపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తెలుసుకుంటూ వారికి భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీని ఆదరించి చంద్రబాబునాయుడిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని తెలిపారు. ప్రతిఒక్కరూ ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యమని తెలిపారు.

గుడిపల్లిలో..

కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ జి.ఎం.రాజు, జడ్పీటీసీ బేటప్ప నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి హేమాంబర్ గౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు సుబ్బు, మాజీ సర్పంచులు అరుణాచలం, రమేష్, యూనిట్ ఇన్‌ఛార్జిలు ప్రకాష్, బాబు, పార్టీ నాయకులు భానుప్రకాష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడిపల్లి: గుడిపల్లి మండలంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు టీఎం బాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడి ఆదేశాలతో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమాన్ని శుక్రవారం గుడిపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కారుకు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' స్టిక్కర్ అతికించి నిరసన తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాలని..అరాచకాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా పరిపాలన సాగించాలని కోరారు.

ఎస్ఆర్‌పురం: మండలంలోని ఏఎంపురం పంచాయతీ రాఘవరాజాపురం గ్రామంలో నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ గ్రామీణ స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం చేపట్టిన 'ఇదేం ఖర్మ.. ఈ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏటా రూ.25 వేలు భారం ప్రభుత్వం మోపుతోందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు గుండయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు బాలాజీనాయుడు, బాబునాయుడు, ప్రధాన కార్యదర్శి దాము, ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు హేమాద్రియాదవ్, యువత ప్రధాన కార్యదర్శి పుల్లూరు బాబు, వాణిజ్య విభాగ అధ్యక్షుడు రామిరెడ్డి. మైనారిటీ నాయకుడు మబూబాషా, మాధవ నాయుడు, చంద్రబాబునాయుడు, దాము, నోమేశ్వర్ రెడ్డి, జానకి రామానాయుడు, చొక్కమడుగు కుమార్, కేఎం రవి తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల: ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని రాష్ట్ర తెలుగురైతు విభాగం ఉపాధ్యక్షులు రామనాథంనాయుడు తెలిపారు. పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి, రాయవారిపల్లి, కావేటిగారిపల్లి పంచాయతీల్లో శుక్రవారం పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామనాథం నాయుడు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలను నాయకులు, కార్యకర్తలు తప్పక పాటించాలని తెలిపారు. మండల టీడీపీ అధ్యక్షులు కష్ణమూర్తి నాయుడు, రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు లెక్కల ధనంజయనాయుడు, సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సింధురవి తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల పంచాయతీలో తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంతో ప్రజలకు జరుగుతున్న నష్టాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఉయ్యాల రమణ, ఓబులేశ్వర్‌రెడ్డి, రవి నాయుడు, శేషాద్రి నాయుడు, గూడూరు హరిబాబు, కష్ణమనాయుడు, మల్లయ్య, వుయ్యాల కిషోర్, ఇమ్రాన్, హరి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

శాంతిపురం: శాంతిపురం మండలం సంతూరు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించారు.

కార్యక్రమంలో నేతలు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కుప్పం ఇన్‌ఛార్జి మునిరత్నం, మనోహర్, త్రిలోక్, పార్టీ అధ్యక్షులు భాష్యం విశ్వనాథనాయుడు, కార్యదర్శి నాగరాజు, మణి, బసవరాజు, రమేష్, జయారెడ్డి, జయరామిరెడ్డి, రుద్రప్ప, చంద్రశేఖర్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' పోస్టర్ల ఆవిష్కరణ

పలమనేరు: పలమనేరు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమ పోస్టర్లను శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. స్థానిక మారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనతో పాటు భావితరాల భవిష్యత్తు చంద్రబాబుతో నే సాధ్యమని ఇంటింటా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వీ బాలాజీ, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి కాజా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కుట్టి, గిరిబాబు, బ్రహ్మయ్య, ఖాజాపీర్,, సుబ్రహ్మణ్యం గౌడ్, గ్యాస్ నాగరాజ్, మదన్, కోటేశ్వర్, లోకేష్ ఆచారి, శ్రీనివాసులు, రహీం, నదీం తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: రాష్ట్రంలో వైసీపీ అవినీతి పాలన సాగుతుందని మాజీ సీఎం పీఏ మనోహర్, మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రాంగణంలో నేతలు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, నిత్యావసర ధరలు, అస్తవ్యస్త పాలన, ప్రజల సమస్యలు గురించి తలపెట్టిన 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంతో గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి నరసింహులు, సీతాపతి, రవి, గంట్లప్ప గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటరమణ, వెంకటాచలం, జ్ఞాన శేఖర్ రెడ్డి, అమర్, హుస్సేన్ ,సతీష్, అవినాష్ ,పెరుమాళ్ , ఆదిల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-రొంపిచర్ల: ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ అందజేస్తున్నామని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. చిచ్చులువారి పల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో రొంపిచెర్ల మండలం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా, ఎలాంటి అవినీతికి తావు లేకుండా గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు నేరుగా ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి పీఏ మునితుకారాం, డీసీసీబీ హరినాథ రెడ్డి, వైస్ ఎంపీపీలు విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, వైసీపీ కన్వీనర్ చెంచురెడ్డి , ఎంపీడీవో రాజేంద్ర, తహసీల్దార్ మురాషా వలి, సర్పంచులు ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, నాయకులు కోటా వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి, జిల్లా మైనారిటీ కార్యదర్శి సైఫుల్ల ఖాన్, విశ్వనాథరెడ్డి, మీనాక్షి, మల్లికార్జున రెడ్డి, లక్ష్మీ కమలాకర్ రెడ్డి, ఎన్.సుబ్రమణ్యం, ఉమాపతి రెడ్డి, శ్రీనాథరెడ్డి, బషీర్, చిన్న నాగరాజ, లక్ష్మయ్య సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి-రొంపిచెర్ల: వికలాంగ విద్యార్థికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంజూరు చేసిన ట్రై సైకిల్ ను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. రొంపిచెర్ల గ్రామ పంచాయతీ, పెద్ద మసీదు వీధికి చెందిన కె.మహమ్మద్ హారీఫ్ రొంపిచెర్ల ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థికి రెండు కాళ్లు పని చేయవు. గతంలో రొంపిచెర్ల గ్రామపంచాయతీలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ట్రై సైకిల్ కావాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. దీంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి దష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుంచి ట్రై సైకిల్ మంజూరు చేయించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ మునితుకారం, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీడీవో రాజేంద్ర తహసీల్దార్ మురాషావలి, ఎంఈఓ హసన్ బాషా, ఆర్ఐ వెంకటరమణ రెడ్డి, సర్వేయర్ సులోచన, సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, కో ఆప్షన్ మెంబర్ సుంకేసుల ఖాదర్ బాషా, వైఎస్సార్సీపీ నాయకులు చెంచురెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న నాగరాజా, లక్ష్మయ్య, గెరిగ నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి వర్సిటీ నాక్ కమిటీకి సర్వం సిద్ధం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నాక్ ప్రిపరేషన్‌లో భాగంగా నేడు మాక్ పీర్ టీం యూనివర్సిటీని సందర్శించింది. ప్రొఫెసర్ వైవిరామిరెడ్డి డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, ప్రొఫెసర్ ఆర్.కర్పగ కుమార వేళ్, ఫార్మర్ వైస్ ఛాన్సర్ మధురై కామరాజ్ యూనివర్సిటీ, తమిళనాడు, ప్రొఫెసర్ జి. రాజారామిరెడ్డి ఫార్మర్ వైస్ ఛాన్సలర్ విక్రమ సింహపురి యూనివర్సిటీ, ప్రొఫెసర్ సి.విష్ణుకాంత్ వైస్ ఛాన్సలర్, కర్ణాటక స్టేట్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ యూనివర్సిటీ విచ్చేసి యూనివర్సిటీలోని వివిధ విభాగాలను సందర్శించి తగు సూచనలను సలహాలను అందించడం జరిగింది. రాబోయే నాక్ లో ఉన్నత గ్రేడ్ సాధించే నిమిత్తమై మాక్ టీం విజిట్ ని ఏర్పాటు చేసినట్లుగా వర్సిటీ వైస్ చాన్సిలర్ ఆచార్య దువ్వూరు జమున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టీము రేపు ఇంకుబేషన్ సెంటర్స్ ని ఫిజికల్ ఫెసిలిటీస్ ని విజిట్ చేస్తారని ఐ క్యూ ఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఉమామహేశ్వరి దేవి తెలియజేశారు.

నేడు రామకుప్పం మండల మీట్

ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పం మండల సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాధాకష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తప్పక హాజరు కావాలని కోరారు.

కాలుష్య నివారణకు మొక్కలు పెంచాలి

ప్రజాశక్తి-పలమనేరు: జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా పలమనేరు ప్రకతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర పలమనేరులో శుక్రవారం మొక్కలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కాలుష్యం నివారణకు ప్రతిఒక్కరూ మొక్కలను పెంచాలని, ప్లాస్టిక్ వస్తువులను వాడటం తగ్గించాలని తెలిపారు.

ఆసుపత్రిలో పింఛను అందజేత

ప్రజాశక్తి-సోమల: శ్వాసకోస వ్యాధితో ఇబ్బంది పడుతూ తిరుపతి రుయాలో చికిత్స పొందుతున్న చిన్న ఉప్పరపల్లె పంచాయతీకి చెందిన మల్లెల వెంకటరామయ్యకు వాలంటీరు విజయ్ తిరుపతికి వెళ్లి పింఛను అందించారు. ఆయన సొంత ఖర్చులతో తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేయడంపై పలువురు అభినందించారు.

నేడు ఓటర్ల నమోదుపై గ్రామసభలు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని అన్ని పంచాయతీలలో శని, ఆదివారాలలో ఓటర్ల నూతన నమోదు, సవరణలుపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు శ్యాం ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నూతన ఓటర్లను చేర్పించడం, సవరణలు చేయడం, ఆధార్ లింక్ చేయడం, బీఎల్వోలు చేపడుతారని..ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని.. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రైం న్యూస్

ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-పులిచెర్ల: కల్లూరు-పులిచెర్ల మార్గమధ్యలోని వగళ్లవారిపల్లి బస్టాపు సమీపంలో శుక్రవారం ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తి ప్రమాదవశాత్తు అదే ట్రాక్టర్ కిందపడి మతి చెందినట్లు కల్లూరు ఎస్సై రవిప్రకాష్ రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. కమ్మపల్లి పంచాయతీ దిన్నె హరిజనవాడకు చెందిన డ్రైవర్ ఏకాంబరం (38) ట్రాక్టర్ నడుపుతూ పులిచెర్ల నుంచి కల్లూరుకి బయలుదేరాడు. వగళ్లవారిపల్లి బస్టాప్ సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో డ్రైవర్ ఏకాంబరానికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రైవేటు వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలోని ఎల్లమ్మరాజుపల్లి సమీపంలో ద్విచక్రవాహం ఢీకొనడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పెద్దకాలవ పంచాయతీ ఎల్లమరాజు పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ మందడి(64) పొలంలో నుంచి ఆవులు మేత గడ్డిని తలపై పెట్టుకుని వెళ్తుండగా గంగాధనెల్లూరు వైపు బైక్ పై వస్తున్న శరవణ ఢీకొన్నాడు. దీంతో వెంకటేష్ మందడికి రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు

ప్రజాశక్తి-సోమల: నిమ్మనపల్లి మండలం కొండయ్యగారిపల్లి గ్రామానికి చెందిన దేవి(34)) గత నెల 26వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆమె భర్త గోవింద లక్ష్మణ సోమల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆకట్టుకున్న భజన బృందం భక్తిగీతాలు

ప్రజాశక్తి-సోమల: సోమలలోని భజన బందం ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మ ప్రచార పరిషత్ టీటీడీ ఆధ్వర్యంలో సోమల భజన కళాకారులు మునిచంద్ర బందం ఒంటిమిట్ట రామాలయంలో అన్నమయ్య గీతాలాపన, భజన కార్యక్రమాలను ఆలపించారు. కళాకారులు ముని వెంకటప్ప, భ్రమరాంబ, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-సోమల: సదుం ఎర్రాతివారిపల్లె రోడ్డులో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను డీసీఎస్‌హెచ్ బీసీ నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, నిర్మాణ పనులలో నాణ్యతగా ఉండాలని.. పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, వైద్యాధికారి శ్రీధర్, ఆసుపత్రి అభివద్ధి కమిటీ ఛైర్మన్ కష్ణారెడ్డి, కమిటీ సభ్యులు, రమాదేవి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

గ్యార్మే పండుగలో మహతి ఫౌండేషన్ ఛైర్మన్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి గ్రామంలో ఏటా అత్యంత పవిత్రంగా ముస్లిం సోదరులు నిర్వహించే గ్యార్మే పండుగను తిలకించడానికి మహతి ఫౌండేషన్ ఛైర్మన్ నాగరాజు, మండల టీడీపీ అధ్యక్షులు కిషోర్ గౌడు, పలమనేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు భువనచంద్ర గౌడు, అరుణ్ పాల్గొని అల్లా ఆశీస్సులు పొందారు. ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని సోదర భావంతో మంచి చెడులపై చర్చించారు.

కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-పులిచెర్ల: దేవలంపేటలో కొలువై ఉన్న శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అభిషేక పూజలు నిర్వహించారు. మార్గశిర మాసం శుక్రవారం సందర్భంగా మహా గణపతి, సుబ్రమణ్యం స్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి, కాశీ విశాలాక్షిమాతకు అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు ఆలయ అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కైలాస సదన్‌కు రూ.16 లక్షలు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కైలాస సదన్‌లో రెండు సింగిల్ రూమ్‌ల నిర్మాణానికి పట్టణానికి చెందని రామ్మూర్తి స్వామి శుక్రవారం రూ.16 లక్షలు విరాళంగా అందజేశారు. అతిథి గృహాల నిర్మాణంలో తనవంతు భాగస్వామ్యం వహించడం ఆనందంగా ఉందని రామ్మూర్తి స్వామి అన్నారు. అనంతరం దాతకు ఆలయ మర్యాదలతో స్వామీ అమ్మవార్ల దర్శనం చేయించారు. ఆలయ పాలక మండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఫిజికల్ డైరెక్టర్ ఆచార్య శివశంకర్ రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులు తరగతి గదిలోని పాఠాలతో పాటు క్రీడలలో కూడా రాణించాలని ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎమ్. శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర్ కళాశాలల అథ్లెటిక్ బాలుర, బాలికల పోటీలను ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండాలంటే క్రీడలలో పాల్గొనాలని సూచించారు. ఈ క్రీడా పోటీలలో 35 కాలేజీల నుంచి 375 మంది అథ్లెటిక్స్ పాల్గొన్నారు. ఇండ్యూజవల్ మెన్స్ ఛాంపియన్‌షిప్‌లో ఎస్వీసిసి డిగ్రీ కాలేజ్ తిరుపతి విద్యార్థి జి.హరి కిషోర్ గోల్డు మెడల్ సాధించగా, ఉమెన్స్ విభాగంలో సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థిని బి.ధరణి గోల్డ్ మెడల్ సాధించారు. ఇన్‌స్టిట్యూషన్ మెన్స్ ఛాంపియన్‌షిప్ విభాగంలో బిఎస్ఆర్ డిగ్రీ కాలేజీ తిరుపతి, ఉమెన్స్ ఛాంపియన్‌షిప్ విభాగంలో సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తిరుపతి గెలుపొందాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఏ.నాగమణి, ఈ.కిషోర్, ఎస్.గపుర్, కె. లక్ష్మీరాజ్యం, డి. రెడ్డి భాస్కర్, సిహెచ్ గోవర్ధన్, చీఫ్ ఆఫీసియల్ ఎఫ్ ఎస్ టి ఓ రాబర్ట్, ఆర్. షబ్బీర్ అహ్మద్, పి. ప్రవళిక, డివి బాలచంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST.JUDGE::GUNTUR
I.A.No: 1211/2019 in M.V.O.P.No: 90/2015
Between:
Vallepu Thirumala & Others ...Petitioners
And
Gaddam Satyavathi & Others ...Respondents
To,
R-6: Chilla Kumara Swamy,
S/o.Viswanadham, Pullamanaidu Village,
Kandrika Ramachendrapuram Mandal,
Chittoor Dist.
(Driver of Lorry AP 03 W 5665)
పై నెంబరు O.P.ని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 6వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:14-12-2022 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:14-12-2022
కె.శివ ప్రసాద్,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్:9848119447